ప్రజాశక్తి

గురువారం 17 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మడ అడవుల అక్రమణ

మడ అడవులు

- విచ్చలవిడిగా చెరువుల తవ్వకాలు
- తాజాగా జింజేరులో 36 ఎకరాల్లో తవ్వకాలు

చెరువుల తవ్వకాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సముద్ర తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కవచం మడ అడవులు అక్రమణలకు గురవుతున్నాయి. మడ మొక్కలను తొలగించి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేస్తున్నారు. రెవెన్యూశాఖలోని కొందరు అక్రమార్కులు అండదండలతోనే అక్రమార్కులు చెలరేగిపోతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. పెడన మండలం జింజేరు పరిసరాల్లోని 36 ఎకరాల లజ్జబండ డ్రయిన్ భూముల్లో మడ అడవుల్లో చెరువులు తవ్వుతున్నారని 2024 డిసెంబర్‌లో గ్రామస్తులు మీకోసంలో ఫిర్యాదు చేశారు. అప్పట్లో చెరువుల తవ్వకాలను నిలుపుదల చేశారు. తాజాగా ఈ భూముల్లో ప్రొక్లైన్లతో చెరువులు తవ్వేస్తున్నారు. మడ భూముల పరిశీలనకు వచ్చిన అధికారులు పాత చెరువులకు మరమ్మతులు జరుగుతున్నాయని చెబుతూ ఏమార్చేందుకు ప్రయత్నించడంతో ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ ఎత్తున మామూళ్ల చేతులు మారడంతోనే కళ్లెదుటే డ్రయిన్ భూములు ఆక్రమించి మడ చెట్లు నరికి చెరువులు తవ్వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ డ్రయిన్ (మిగతా 2లో)

ఎఎంసి ఛైర్మన్ల నియామకం

తులసీరావు (మల్లేశ్వరం)

వాసు (గొల్లపూడి)

నవ్యశ్రీ (మైలవరం)

కోగంటి (కంచికచర్ల)

ప్రవీణ్‌కుమార్ (ఉయ్యూరు)

దుర్గాప్రసాద్ (మచిలీపట్నం)

వెంకటేశ్వరరావు (అవనిగడ్డ)

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఏడు పదవులు భర్తీ

టిడిపికి కంచికచర్ల, గొల్లపూడి, ఉయ్యూరు, మచిలీపట్నం, దివి, మల్లేశ్వరం, జనసేనకు మైలవరం

ప్రజాశక్తి - కంచికచర్ల, అవనిగడ్డ, మచిలీపట్నం రూరల్, మైలవరం, ఉయ్యూరు, బంటుమిల్లి

ప్రభుత్వం బుధవారం రాష్ట్రంలోని 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. వీటిలో టిడిపికి 25, జనసేనకు 4, బిజెపికి 1 దక్కాయి. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఏడు మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం జరిగింది. వీటిలో ఆరు ఛైర్మన్ల పదవులు టిడిపికి, ఒక ఛైర్మన్ పదవి జనసేనకు కేటాయించారు. మొత్తం ఏడు పదవులకుగాను ఆరు పురుషులకు, ఒకటి మహిళకు ఇచ్చారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, అవనిగడ్డ (దివి), పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు, పెడన నియోజకవర్గం బంటుమిల్లి (మల్లేశ్వరం), ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం, నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మార్కెట్ కమిటీల ఛైర్మన్ల పదవులు టిడిపికి దక్కాయి. మైలవరం నియోజకవర్గం గొల్లపూడి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని మాత్రం జనసేనకు కేటాయించారు. మచిలీపట్నం ఎఎంసి ఛైర్మన్‌గా ఎస్‌జిఎన్ వెంకట దుర్గాప్రసాద్ (కుంచె నాని), అవనిగడ్డ ఎఎంసి ఛైర్మన్‌గా కొల్లూరి వెంకటేశ్వరరావు, పెనమలూరు ఎఎంసి ఛైర్మన్‌గా కొండా ప్రవీణ్ కుమార్, మల్లేశ్వరం ఎఎంసి ఛైర్మన్‌గా ఒడుగు తులసీరావు నియమితులయ్యారు. అలాగే కంచికచర్ల ఎఎంసి ఛైర్మన్‌గా కోగంటి వెంకట సత్యనారాయణ, మైలవరం ఎఎంసి ఛైర్మన్‌గా కొనకళ్ల నవ్యశ్రీ, గొల్లపూడి ఎఎంసి ఛైర్మన్‌గా నర్రా వాసు నియమితులయ్యారు. (మిగతా 2లో)

చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలి

ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు కాశీనాథ్ డిమాండ్

వార్త 3లో

బిసెంట్ రోడ్ అన్సారి పార్క్ వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, చిరు వ్యాపారులు

ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రచురణకర్తలు, సాహితీవేత్తలు

27న గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ సదస్సు

పలు అంశాలపై చర్చించనున్న సాహితీవేత్తలు, రచయితలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాల అభివద్ధి, ప్రభుత్వ నిధుల కేటాయింపు, ఉద్యోగాల ఖాళీలు భర్తీ, మాత భాషా వికాసం వంటి పలు సమస్యలపై చర్చించేందుకు ఈనెల 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్, పుస్తక ప్రచురణ కర్తల అధ్యక్షులు పల్లవి వెంకట నారాయణ తెలిపారు. విజయవాడ సివిల్ కోర్టుల సమీపంలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ గ్రంథాలయంలో బుధవారం ఈ సదస్సు ప్రచార పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సదస్సును ఉదయం 9.30 గంటలకు విద్యావేత్త, మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రారంభిస్తారని, ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. అతిథులుగా గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు రావి శారద, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు పాపినేని శివశంకర్, సయ్యద్ సలీం, మధురాంతకం నరేంద్ర, పెనుగొండ లక్ష్మీనారాయణ, వెన్నా వల్లభరావు, పి.సత్యవతి, వేంపల్లి షరీఫ్, విద్యావేత్త సాకం నాగరాజు, రచయిత, జర్నలిస్ట్ నల్లి ధర్మారావు, భాషోద్యమకారుడు రమేష్ పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా 'తెలుగు నాట గ్రంథాలయోద్యమ చరిత్ర' పుస్తకావిష్కరణ ఉంటుందని తెలిపారు. 11 గంటలకు 'విద్యా సంస్థలు - గ్రంథాలయాలు' అంశంపై జరిగే రెండో సదస్సులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ మధురాంతకం నరేంద్ర, మాజీ ఎంఎల్‌సి, విద్యావేత్త కె.ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం పలువురు సాహితీవేత్తలు, రచయితల సందేశాలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు "సాంకేతిక యుగం - పుస్తక పఠనావశ్యకత' అంశంపై మూడో సదస్సు జరుగుతుందని తెలిపారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు "పౌర గ్రంథాలయాలు - సమస్యలు - పునర్నిర్మాణం'పై నాలుగో సదస్సు జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు 'పౌర గ్రంథాలయాలు - సాహిత్యం ప్రాధాన్యత'పై ముగింపు సదస్సు జరుగుతుందని తెలిపారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక సాంస్కృతిక మేధో వికాసానికి అయ్యంకి వెంకట రమణయ్య, నాళం కృష్ణారావు, కొండా వెంకటప్పయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు వంటి వారు చేపట్టిన ఉద్యమ ఫలితంగా 1948లో మద్రాసు చట్టం, 1960లో ఆంధ్రప్రదేశ్ చట్టాల ద్వారా గ్రంథాలయ వ్యవస్థకు (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

మడ అడవుల ఆక్రమణ

పరిధిలోని ఇక్కడ ఒక్క చోటే కాదు..పెడన మండలంలోని ముంజులూరు, మణిమేశ్వరం, అచ్చవారిపాలెం, మచిలీపట్నం మండలం కానూరులో వందల ఎకరాల్లో మడ అడవులు మాయమయ్యాయి. రొయ్యల చెరువులు విస్తరించాయి. మడ చెట్లు అడ్డు తొలగిపోవడంతో సముద్రపు పోటుకు ఉప్పునీరు సాగు భూముల్లోకి చొచ్చుకు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ డ్రయిన్ పరిసరాల్లోనే కాదు... సముద్ర తీరంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కృత్తివెన్ను మండలం ఇంతేరు సర్వే నంబర్ 94లో 3,547 ఎకరాల్లోని మడ అడవుల్లో 2,200 ఎకరాల్లో చెరువులుగా మారిపోయాయి. బందరు మండలం కానూరులో 650 ఎకరాలు. క్యాంబెల్‌పేటలో 300 ఎకరాల్లోని మడ అడవుల్లో చెరువులు తవ్వకాలు జరిగాయి. చెరువులను రొయ్యల పెంపకాలకు లీజులకు ఇస్తున్నారు.

రెవెన్యూలో అక్రమార్కులు

రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులకు మడ అడువుల తవ్వకాలు కాసులు కురిపిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. మచిలీపట్నం, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని సముద్ర తీర, డ్రయిన్ పోరంబోకు భూములకు ఎకరాకు రూ.15 వేలు మామూళ్లు తీసుకుని ఫిర్యాదులను పట్టించుకోకుండా అక్రమ తవ్వకాలకు ఊతమివ్వడంతోనే ఆయా ప్రాంతాల్లో మడ అడువులు వేలాది ఎకరాల్లో రొయ్యల చెరువులు తవ్వకాలు జరిగాయనే ఆరోపణలు వినస్తున్నాయి.

27న గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ సదస్సు

ఒక రూపం వచ్చిందని గుర్తుచేశారు. ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో 8 శాతం సెస్ గ్రంథాలయాల అభివద్ధికి, పుస్తకాల కొనుగోలు, సిబ్బంది నియామకానికి ఖర్చు పెట్టాల్సి ఉందన్నారు. అయితే పాలకులు గత కొన్నేళ్లుగా ఈ అంశాన్ని ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నేడు గ్రంథాలయాలు మూలన పడుతున్నాయని చెప్పారు. ప్రజలు కూడా గ్రంథాలయాలకు వెళ్లడానికి ఏమాత్రం ఆసక్తి చూపడం లేదన్నారు. ఈ దశలో గతంలోనే గ్రంథాలయ ఉద్యమం మొదలైందని, విజయవాడ నుండే పునర్వికాస ఉద్యమం పారంభమైందని పేర్కొన్నారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ కన్వీనర్ కె.లక్ష్మయ్య, అధ్యక్షులు మనోహర్ నాయుడు మాట్లాడుతూ విద్యాసంస్థలు, పౌర గ్రంథాలయాలు, నేటి సాంకేతిక విప్లవయుగంలో పుస్తక పఠన ఆవశ్యకత, 'గ్రంథాలయ వ్యవస్థ పునర్వ్యస్థీకరణ - సమస్యలు - పరిష్కారాలు' వంటి అంశాలపై చర్చించేందుకు వివిధ రంగాల ప్రముఖులు సదస్సుకు హాజరు కానున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రచురణ కర్తలు బి.బాబ్జి, విశ్వేశ్వరరావు, కాట్రగడ్డ స్వరూపరాణి (ఎంబివికె), పరుచూరి అజయ్, మోతుకూరి అరుణకుమార్ (అరసం), ఆంజనేయ రాజు (ఎక్స్ రే), చలపాక ప్రకాష్ (ఆంధ్రప్రదేశ్ రచయితలు సంఘం), నవరత్న రవి, సాహితీ లక్ష్మి, జెపి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ల నియామకం

నందిగామ నియోజకవర్గంలో కీలకనేతగా కోగంటి

కంచికచర్ల ఎఎంసి చైర్మన్‌గా నియమితులైన టిడిపి మండల అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) మండలంలోని నక్కలంపేట గ్రామానికి చెందిన వారు. కోగంటిది వ్యవసాయ కుటుంబం. ఆయన పెదనాన్న కోగంటి వెంకటేశ్వరరావు రాజకీయ వారసుడిగా 2006లో రాజకీయాలలోకి వచ్చారు. మాజీమంత్రి దేవెమినేని ఉమా ముఖ్య అనుచరుడిగా ముద్ర పడ్డారు. 2009, 2014లో నందిగామ (ఎస్‌సి) శాసనసభ్యులుగా తంగిరాల ప్రభాకరరావు గెలుపునకు కృషి చేశారు. ప్రభాకరరావు మృతితో 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కుమార్తె తంగిరాల సౌమ్య గెలుపునకు కోగంటి రాకీయంగా, ఆర్థికంగా తోడ్పడ్డారు. 2024లో తిరిగి సౌమ్య గెలుపునకు కషి చేశారు. 2009 నుండి టిడిపి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. 2014లో కంచికచర్ల జడ్‌పిటిసి సభ్యునిగా ఎన్నికయ్యారు. 2021లో వైసిపి హయాంలో కూడా నక్కలంపేట ఎంపిటిసి సభ్యునిగా విజయం సాధించారు. టిడిపిలో 2009 నుండి నందిగామ నియోకవర్గ నేతగా కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు ఎఎంసి చైర్మన్‌గా నియమితులయ్యారు. ఎంఎల్‌ఎ సౌమ్య, వియవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆయన పేరును అధిష్టానానికి సిఫార్సు చేశారు. తన నియామకానికి కషి చేసిన ఎంఎల్‌ఎకు, ఎంపికి, టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌కు, మాజీ మంత్రి దేవినేని ఊమాకు కోగంటి కృతజ్ఞతలు తెలిపారు.

దివి ఎఎంసి చైర్మన్ పదవిపై ఉత్కంఠకు తెర

అవనిగడ్డ (దివి) ఎఎంసి చైర్మన్‌గా కొల్లూరి వెంకటేశ్వరరావు పేరు ప్రకటించడంతో దివిసీమలో ఈ పదవిపై ఉన్న ఉత్కంఠత తెరపడింది. కొల్లూరి టిడిపి ఆవిర్భావం నుండీ పార్టీలో ఉన్నారు. 1986లో ఆ పార్టీలో చేరిన ఆయన మొట్టమొదటిగా 2001లో ఎంపిటిసి సభ్యునిగా ఎన్నికయ్యారు. 2014లో అవనిగడ్డ జడ్‌పిటిసి సభ్యునిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. జనసేన ఎంఎల్‌ఎ మండలి బుద్ధప్రసాద్‌కు అనుచరుడుగా కొల్లూరి కొనసాగుతున్నా టిడిపిని మాత్రం వీడలేదు. నియోజకవర్గంలో టిడిపికి ఎస్‌సి సామాజికవర్గం నుండి బలమైన నేతగా ఉన్నారు. బుద్ధ ప్రసాద్ ఆశీస్సులు కూడా ఉండడంతో ఆయనకు చైర్మన్ పదవి దక్కింది. అయితే జనసేనకు చెందిన కొందరు ఈ పదవిని ఆశించినా ఘంటసాల ఎఎంసి చైర్మన్ పదవిని ఆ పార్టీకే కేటాయించడంతో దివి చైర్మన్ పదవిని టిడిపికి ఇచ్చారు. కొల్లూరి నియామకం పట టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కొల్లూరిని ఎంఎల్‌ఎ బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రావు బుధవారం ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెదపాలెం సర్పంచ్ దున్న రాజేష్, నీటి సంఘం అధ్యక్షుడు దాసినేని శ్రీనివాసరావు, కూటమి నాయకులు చందన నరసింహారావు, పూతబోయిన అరుణ్ కుమార్, బండ్రెడ్డి హరి, మేడికొండ విజయ్, మండలి సుధీర్, తండు గంగాధర్ పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావును అభినందిస్తున్న మండలి

మైలవరంనకు మహిళ నియామకం

మైలవరం ఎఎంసి చైర్మన్‌గా నియమితులైన కొనకళ్ల నవ్యశ్రీ చంద్రగూడెం గ్రామానికి చెందిన వారు. ఆమె భర్త శీలం బ్రహ్మయ్య జనసేన మైలవరం మండల అధ్యక్షునిగా ఉన్నారు. అయితే మొదటి నుంచి మైలవరం ఎఎంసి చైర్మన్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నించిన జి.కొండూరు మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావుకు నిరాశ తప్పలేదు. గొల్లపూడి ఎఎంసి చైర్మన్‌గా నర్రా వాసు నియమితులయ్యారు.

గతంలో జడ్‌పిటిసిగా ఉన్న తులసీరావు

మల్లేశ్వరం ఎఎంసి చైర్మన్‌గా నియమితులైన వడుగు తులసీరావు గతంలో జడ్‌పిటిసి ఉన్నారు. ప్రస్తుతం టిడిపి బంటుమిల్లి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. గతంలో కాగిత వెంకట్రావుకు, ప్రస్తుత కాగిత కష్ణ ప్రసాద్‌కు బాగా సన్నిహితులుగా పేరొందారు. తులసీరావు ఎంపికపట్ల కత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాలకు చెందిన పలువురు నేతలు, టిడిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి కొల్లు అనుచరుడిగా ఉన్న కుంచె నాని

మచిలీపట్నం ఎఎంసి చైర్మన్‌గా ఎస్‌జిఎన్.దుర్గా ప్రసాద్ (కుంచె నాని) నియమితులయ్యారు. ఆయన టిడిపి మచిలీపట్నం మండల అధ్యక్షునిగా సుదీర్ఘకాలం నుండి ఉన్నారు. మంత్రి కొల్లు రవీంద్రకు అనుయాయుడుగా ఉన్నారు. కుంచె నానికి చైర్మన్ పదవి రావడం పట్ల పలువురు టిడిపి నాయకులు, కార్యర్తలు హర్షం వ్యక్తం చేశారు.

కొండా నియామకం పట్ల హర్షం

ఉయ్యూరు ఎఎంసి చైర్మన్‌గా మండలంలోని గండిగుంట గ్రామ పంచాయతీ ఆనందపురంనకు చెందిన కొండా ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. టిడిపి పెనమలూరు నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జిగా ఉన్న ఆయన గతంలో పార్టీ ఉయ్యూరు మండల అధ్యక్షుడుగా పనిచేశారు. ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్ విజయానికి కృషి చేశారు. తన నియామకం పట్ల సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంకు కీలకపాత్ర : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ నూతన రీజనల్ మేనేజర్, ఎన్‌టీఆర్ జిల్లా డీసీసీ-డీఎల్‌ఆర్‌సీ కన్వీనర్ ఎంవీ తిలక్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ లక్ష్మీశ.. నూతన కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమగ్రాభివద్ధిలో లీడ్ బ్యాంక్‌ది కీలక పాత్ర అని, డీసీసీ-డీఎల్‌ఆర్‌సీ కన్వీనర్‌గా సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాల ఫలాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరువచేయడంలో, వివిధ రకాల బ్యాంకు రుణాల మద్దతులోనూ సానుకూల దక్పథంతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక పాల్గొన్నారు.

రెవెన్యూ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, వివిధ అంశాలపై స్పష్టమైన అవగాహనతో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కషిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్‌ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. క్రమబద్ధీకరణ పథకానికి సంబంధించిన జీవో నెం.30 కింద అందిన దరఖాస్తులు, ఇళ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం, ఇటీవలి కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల అమలు కార్యాచరణ, భూ బదలాయింపులు, 22(ఏ) జాబితాలోని ప్రైవేటు భూములు, అసైన్‌మెంట్, ఆర్‌వోఆర్-వెబ్‌ల్యాండ్ సమస్యలు, రీసర్వే తదితర అంశాలపై సీసీఎల్‌ఏ జయలక్ష్మి మార్గనిర్దేశనం చేశారు. స్పష్టమైన ప్రణాళికతో రెవెన్యూ అంశాలపై దష్టిసారించాలని ఆదేశించారు. వీసీలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే మార్గదర్శకాలు, సీసీఎల్‌ఏ వారి సూచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఆయా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రీసర్వేకు సంబంధించి పైలట్ కింద 16 గ్రామాల్లో 77 ప్రత్యేక బందాలు, 16 రోవర్ల సహకారంతో రీసర్వే జరిగిందని.. గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయినందున, తర్వాతి కార్యకలాపాల పూర్తికి కషిచేస్తున్నామన్నారు. అదేవిధంగా రెండో దశలో 8 గ్రామాల పరిధిలోని 68 బ్లాకుల్లో 68 బందాలు, 35 రోవర్లతో చేపట్టిన రీసర్వే కార్యకలాపాలను కూడా వేగవంతం చేస్తున్నామని, లక్ష్యాల మేరకు ప్రగతి చూపేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

గన్నవరం రాయ నగర్ డోర్ నెంబర్ 9-105లో నివాసం ఉంటున్న దిమ్మిటి వెంకట శివరావు తండ్రి సత్యనారాయణకు చెందిన ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. పాస్ పోర్ట్ నెంబర్ **A7172316,** దీనిని జిరాక్స్ తీయడానికి 9-4-25న మూడు బొమ్మల సెంటర్ కు బైకులో పెట్టుకుని వెళ్లి పాస్ పోర్ట్ జిరాక్స్ తీయించుకుని తిరిగి ఇంటికి వెళ్లి చూడగా ఒరిజినల్ పాస్ పోర్ట్ కనిపించకపోవడంతో వెనక్కి వెళ్లి వెతికిననూ దొరకలేదు. అది ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
దిమ్మిటి వెంకట శివరావు,
గన్నవరం, :ఫోన్:9849678528,

పేరు మార్పు / సవరణ

నేను గుండెబోయిన లక్ష్మణ్, S/o. గుండెబోయిన శ్రీనివాసరెడ్డి, నివాసం: డోర్ నెం. 17-23-18ఎ, సుందరరావు వీధి, ఆర్‌సిఎం చర్చి దగ్గర, పెజ్జొనిపేట, విజయవాడ. ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు **GUNDEBOINA LAKSHMAN** అని ఇంటిపేరు తప్పుగా నమోదు కాబడినది. నా అసలు పేరు **GUNDEBOENA LAKSHMAN.** కావున నేటి నుండి నా పేరును **గుండెబోయిన లక్ష్మణ్** S/o **గుండెబోయిన శ్రీనివాసరెడ్డి (GUNDEBOENA LAKSHMAN S/o GUNDEBOENA SRINIVASA REDDY)** గా పిలవబడును. ఆధార్‌కార్డులో పేరు మార్పు కొరకు.

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
D.O.PNo.29/2022

Between పిటీషనరు :
YADLA RAVI KRISHNA@ KRISTOPER,
S/o. (Late) Chittibabu
D.No.16-144, Polavaram Village, and Mandal, W.G.Dist.
Respondents :
YADLA CHINNARI@ TEJESWARIDHINI, W/o. Ravi Krishna @ Kristoper,D/o. Tonallapati Yesubabu @ Chanti Raja Rajeswari peta, Near Ajith Singh Nagar, VIJAYAWADA.

వాయిదా 01.05.2025

పై నెంబరు డైవర్స్ ఒపిలో మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించు చున్నారు. కావున వాయిదా తేదిన మీరు ఉదయం **10.30ని॥లకు** పై కోర్టువారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపర్చకొనగలరు లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

KODURI SURYA RAGHAVULU
Advocate,
KOVVURU, Cell : 94411 16118

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA
1.A. NO. 365/2020 IN O.S. NO. 39 / 2020

Between :
Buddana Prasad ....Petitioner/Plaintiff
And
Buddana Udaya Bhaskara Kumari and others ... Respondents/Defendants
To:
The Respondent No. 11
A. Anuradha, W/o Arun Kishore,
R/o D.No: 31-10-22, FF-101,
Sai Mullapudi Heights, Malaria office Road, Machavaram, Vijayawada-520004.

పై నెంబరు పిటిషన్ లోని 11వ రెస్పాండెంట్ కు శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం వుత్తర్వులు జారీచేసి యున్నారు. కావున సదరు 11వ రెస్పాండెంట్ ది. 01-05-2025వ తేది ఉదయం గం. 10.30ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను, లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

(By order of the court)
Sri. Thota Venkateswara Rao,
Advocate,
Kakinada.
Sri. M. Samba Siva Rao,
Smt. M.V.L. Gopi Ratnam,
Sri. M. Koti Nagaiah,
Advocates,
D.No: 27-30-7, Akulavari street,
Governorpet, Vijayawada -2.
Cell : 9948092920
Vijayawada,
Date:16-04-2025.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSIONS JUDGE, KAKINADA
I.A. NO. 119/2021 IN O.S. NO. 39/2020

Between:
Buddana Prasad .... Petitioner / Plaintiff
And
Buddana Udaya Bhaskara Kumari and others ..... Respondents /Defendants
To:
The Respondent Nos. 11 and 12
R11: A. Anuradha, W/o Arun Kishore, R/o D.No: 31-10-22, FF-101, Sai Mullapudi Heights, Malaria office Road, Machavaram, Vijayawada-520004
R12: D. Srilakshmi, W/o Jagadeesh, retired railway employee, house wife, R/o S-3, Sri Sai Sashanka Towers, Ramamandir street, Kasturibai pet, Vijayawada-10.

పై నెంబరు పిటిషన్ లోని 11 మరియు 12 వ రెస్పాండెంట్స్ కు శ్రీ కోర్టువారు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా వాది యొక్క నోటీసు తీసుకొను నిమిత్తం వుత్తర్వులు జారీచేసి యున్నారు. కావున సదరు 11 మరియు 12 వ రెస్పాండెంట్స్ ది. 01-05-2025వ తేది ఉదయం గం. 10.30ని.లకు పై చెప్పిన కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను, లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో తెలియపరచడమైనది.

(By order of the court)
Sri. Thota Venkateswara Rao,
Advocate,
Kakinada.
Sri. M. Samba Siva Rao,
Smt. M.V.L. Gopi Ratnam,
Sri. M. Koti Nagaiah,
Advocates,
D.No: 27-30-7, Akulavari street,
Governorpet, Vijayawada -2.
Cell: 9948092920
Vijayawada,
Date: 16-04-2025.

మచిలీపట్నంలో...

కంకిపాడు మండలంలో...

కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణకు ధర్నా

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ఆప్కాస్‌లో పని చేస్తున్న మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కార్మికులకు రిటైర్మెంట్ వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఫెడరేషన్ పిలుపుమేరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం కమిటీ సీఐటీయూ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మతి చెందిన లేదా రిటైర్మెంట్ అయిన పారిశుధ్య కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటియుసి నాయకులు వై ఈశ్వరరావు, సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్ జయ రావు, యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ బుల్లెమ్మ, తాడిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** తాడిగడప మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షురాలు వై. సరళ మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి కార్మికులకు పెండింగ్‌లో ఉన్న హెల్త్ అలవెన్స్,సమ్మె కాలం డబ్బులు ఇవ్వలేదని, అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్యదర్శి మధిర ఏడుకొండలు, కోశాధికారి చొప్పవరపు రత్నకర్ణ, తాడిగ డప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు డేవిడ్ రాజ్, పాల్గొన్నారు.

నీటి తీరువా వసూలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో నీటి తీరువా పన్నును అత్యధిక ప్రాధాన్యతతో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెవెన్యూ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32 కోట్ల రూపాయల నీటి తీరువా పన్ను వసూలు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 9 కోట్ల రూపాయలు వసూలు చేశారన్నారు. మిగిలిన పన్ను కూడా రైతుల నుండి సత్వరమే వసూలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పన్ను ద్వారా పంట కాలువల మరమ్మతులు చేపట్టుటకు ఎంతో వీలుంటుందన్నారు. భూముల క్రమబద్ధీకరణ ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని అభ్యంతరం లేని పోరంబోకు భూములలో ఎవరైనా అక్రమంగా నివసిస్తూ ఉంటే గుర్తించి వారి చేత క్రమబద్ధీకరణకు దరఖాస్తులు పెట్టిం చాలని సూచించారు. సబ్ డివిజన్లు సజావుగా చేయా లన్నారు. ఈ వర్చువల్ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డిఓలు స్వాతి, బాలసుబ్రమణ్యం, హేలా షారోన్ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి భద్రతకు స్టాక్‌పాయింట్ గుర్తింపు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : సర్వేపల్లి రాధాకష్ణ విద్యార్థి మిత్రలో భాగం గా రాబోయే విద్య సంవత్సరం విద్యార్థిని, విద్యార్థుల కు అందజేసే స్టూడెంట్ కిట్స్ ని నిల్వ చేయుటకు పెడన మండలంలో ఒక స్టాక్ పాయింట్ ను గుర్తించినట్లు సమగ్ర శిక్ష కష్ణాజిల్లా ఏపీసీ ముదిగొండ ఫణి ధూర్జటి తెలిపారు. బుదవారం పెడన మండలంలో స్టాక్ పాయింట్ గల బి జీ కే జడ్పీహెచ్ స్కూల్‌ను సందర్శించి స్టాక్ పాయింటును పరిశీలించి సంతప్తి ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ రమేష్ ,హెచ్ఎం అశోక్ పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయం : ఎస్‌పి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మనం సాధించిన దానిలో కొంత భాగం నిరాశ్రయులైన, సహాయం కోసం అర్థించే వారికి వితరణ, అన్నదాన కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీ యమని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు.1989 సంవత్సరం బ్యాచ్ వారు పోలీస్ శాఖలోకి ప్రవేశించి 36 సంవత్సరాలు పూర్తి చేసుకుని 37 వ సంవత్సరంలో అడుగుపెడుతుండగా అందుకోసం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పెడనలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్పీ ఆర్.గంగాధరరావు 70 మందితో నడుస్తున్న అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో వారందరికీ స్వయంగా వడ్డించి వారి వివరాలను తెలుసుకొని వారితో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థను నిర్వహిస్తున్న భార్యాభర్తలు ఇరువురు వికలాంగులు అయినప్పటికీ, తమ తోటి వారి కడుపు నింపాలని, అనేక సంవత్సరాల నుండి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా,1989వ సంవత్సరం బ్యాచ్ పోలీస్ సిబ్బంది ఇందులో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం అమ్మ ఫుడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకుల కు 1989 బ్యాచ్ సేకరించిన ఆర్థిక భరోసాను ఎస్పీ చేతుల మీదుగా వారికి అందజేశారు.

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రతిఒక్కరూ నిప్పుతో అప్రమ త్తంగా ఉండడం ద్వారా ప్రమాదాలు నివారించు కోవచ్చునని అవనిగడ్డ ఫైర్ ఆఫీసర్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించు కొని బుధ వారం ఆమనగడ్డలోని అమత హైట్స్ అపార్ట్మెంట్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మూడో రోజు స్థానిక రాజేంద్రనగర్‌లోని మానస సరోవరం, ప్రశాంతి అపార్టుమెంట్‌లలో అగ్నిప్రమాదాలను నియంత్రించే పద్ధతులపై ప్రత్యక్ష ప్రయోగాలు చేసి చూపించారు. అనంతరం అపార్టుమెంట్ వాసులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్నిప్రమాదాలను ఎలా నియంత్రించాలో చేసి చూపించారు. అగ్ని ప్రమాదం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళకువలను వివరించారు.

చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలి

ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు కాశీనాథ్ డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడలోని చిరు వ్యాపారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం బీసెంట్ రోడ్ అన్సారి పార్క్ ఎదురుగా విజయవాడ హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ హాకర్ల సమస్యలను పరిష్కరించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పొట్టకూటి కోసం 50 సంవత్సరాలకు పైగా బీసెంట్ రోడ్డులో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారిపై అధికారి పార్టీ నేతలు బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తూ వారి జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నారని చెప్పారు. ఇది ఏమాత్రం సరైంది కాదన్నారు. బీసెంట్ రోడ్డులో గొడవలు సృష్టించి లబ్ధి పొందాలని కొంతమంది టిడిపి నాయకులు చేస్తున్న కుట్రలు సాగనివ్వమని హెచ్చరించారు. బీసెంట్ రోడ్డు షాపు యజమానులు టిడిపి నాయకుల ఉచ్చులో పడవద్దని కోరారు. సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు చిరు వ్యాపారుకు రక్షణ కల్పిస్తామని చెప్పి నేడు వారి జీవనోపాధిని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చిరు వ్యాపారుకు రక్షణ కల్పించి అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాకర్లను అధికార కూటమి నేతలు ఇబ్బందులు చేయాలనుకుంటే ఐక్యంగా వారు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. స్థానిక కార్పొరేటర్ బెదిరింపులు నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కోశాధికారి వై.సుబ్బారావు, నగర నాయకులు బాలబొమ్మ లక్షణ, విజయవాడ హకర్స్, తోపుడు బండ్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు (భూలోకం), సిహెచ్ మురళి, బెవర శ్రీను, ఎస్కే మస్తాన్, వై.స్రవంతి, సూరమ్మ, బి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం తరకటూరు సమీపంలో బుదవారం జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నం వైపు వస్తున్న బైకును కారు వెనుక నుండి వేగంగా ఢీకొనడంతో బైక్‌పై ఉన్నవారు చెల్లాచెదురుగా పడిపోయారు. క్షతగాత్రులను హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బాలుడు రిత్విక్ (9), పూర్ణిమ, నాగరాణిలు గాయపడ్డారు. బైకు నడుపుతున్న తిరుమలరావు కు స్వల్ప గాయాలు అయ్యాయి. గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కోనేరు సెంటర్ మీదుగా బస్సులు నడపాలని వినతి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : విజయవాడ వెళ్లే బస్సులను కోనేరు సెంటర్ మీదుగా నడపాలని డిపో మేనేజర్ పెద్దిరాజు సిపిఎం మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు విజయవాడ వెళ్లే బస్సులు బందరు కోనేరు సెంటర్ మీదుగా వెళ్లేవని, సుమారుగా 15 రోజుల నుండి ఆర్టీసీ యాజమాన్యం వారు విజయవాడకు వెళ్లే బస్సు సర్వీస్ లను గతం వలె కాకుండా, బందరు బైపాస్ మీదగా మూడు స్తంభాల నుండి విజయవాడ వెళ్లే లాగా డిపో యాజమాన్యం తీసుకొన్నా నిర్ణయం వల్ల మచిలీపట్నం ప్రజానీకం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అదే సందర్భంలో ఈ 15 రోజులు కాలంలో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉండటం వల్ల బస్సు ఎక్కడం కూడా తగ్గిందని ఆయన అన్నారు. డిపో యాజమాన్యం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిపిఎం నగర కమిటీ సభ్యులు చిరువోలు జయరావు, టి చంద్రపాల్, ఎండి యునస్, కొడాలి సుజాత పాల్గొన్నారు.

పలు పోలీస్‌స్టేషన్లలో ఐజి తనిఖీలు

సిబ్బందికి సూచనలిస్తున్న ఐజి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఏలూరు రేంజ్ ఐజి జివి అశోక్ కుమార్ మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని కృత్తివెన్ను, మచిలీపట్నం పోలీస్ స్టేషన్లలో తనిఖీ నిర్వహించారు. ఈ వార్షిక తనిఖీల్లో ఐజిపితో పాటు కష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, బందరు డిఎస్పి సిహెచ్ రాజా, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కత్తివెన్ను పోలీస్ స్టేషన్ తనిఖీకి విచ్చేసిన ఐజిపికి పోలీసు అధికారులు మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడానికి ముందు ఐజి ఎస్పీ, బందరు డిఎస్పి తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో గల పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. మొదటగా పోలీస్ స్టేషన్ల పరిసర ప్రాంతాలను పరిశీలించి స్టేషన్ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను చూసి ఎల్లవేళలా పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , ఆహ్లాదకరమైన వాతావరణం స్టేషన్ లో ఉంటే సిబ్బందిలో పని ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచుకోవాలని, ప్రతి అంశాన్ని రికార్డులలో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని, రికార్డు లు అప్డేట్ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని తెలిపారు.

ఉపాధి కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు మండలంలో ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు స్థానిక ఎపిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటకళ్యాణ్ మాట్లాడుతూ మండలంలో సుమారు 4 కోట్లు గత మార్చినాటికే ఉన్నాయని ఈ రెండు వారాల్లో ఇంకా బకాయిలు పెరిగిపోయి ఉన్నాయని కూలీలకు 12 వారాలుగా బకాయిలు రాక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం బకాయిలను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర, ప్రభుత్వ అధికారులు మంత్రులు వేతన బకాయిలు విడుదలైనట్లు ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మౌలికసదుపాయాలు లేక టెంట్లు మెడికల్ కిట్లు, మంచినీరు ఇలాంటి మౌలిక సదుపాయాలు లేవని వీటిని వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గడ్డం ప్రభాకర్, కౌలు రైతుల సంఘం నాయకులు చాట్ల.రవి, మరియు అద్దంకి సాయిబాబు, చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారంపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, మహిళలు

విజయవాడ : పేజ్జొని పేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రంలో డాన్ బోస్కో నవజీవ సంస్థ వారు న్యూట్రిషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఫాదర్ మెల్చిర్ మాట్లాడుతూ పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టకుండా పౌష్టికాహారాన్ని పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం ఇటలీయ డాక్టర్ వెనీర్ డెంటల్ డాక్టర్ అయిన మాట్లాడుతూ పిల్లలు పళ్ళను కూడా మంచిగా చూసుకోవాలని లేకపోతే సమస్యలు వస్తాయని తెలిపారు. దంత సమస్యలుంటే నవజీవన్ బాలభావం డెంటల్ క్లినిక్‌లో చూపించుకోవచ్చని తెలిపారు. డాక్టర్ షారోన్ మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ అయిన ఎండి వసంత కుమారి వి.సునీత డాక్యుమెంటేషన్ శ్రావణ్ కుమార్ టీచర్స్ రేవతి లలిత రాజలక్ష్మి ఆశాజ్యోతి సుజాత పెద్దింట్లమ్మ మేరీ రెబ్బక ఆశ, అనిష్మ పాల్గొన్నారు.

మణిపాల్‌లో కాలేయ మార్పిడిలో నూతన విధానం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మణిపాల్ హాస్పిటల్ సౌత్ ఏసియా లివర్ ప్రోగ్రాం ద్వారా కాలేయ మార్పిడిని విజయవంతంగా చేయడంతో పాటు, సర్జరీ అనంతరం మెరుగైన రికవరీ ఉంటుందని ప్రముఖ లివర్ సర్జన్ ప్రొఫెసర్ టామ్ చెరియన్ అన్నారు. మణిపాల్ హాస్పిటల్ నందు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ – సౌత్ ఆసియన్ లివర్ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో ఇఆర్ఎఎస్‌ను అంటే సర్జరీ అనంతరం మెరుగైన రికవరి ని పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. కాలేయ మార్పిడి తరువాత కేవలం ఐదు రోజులలోనే డిశ్చార్జ్ చేయడం అనేది దేశంలోనే మొదటిసారి అన్నారు. శాస్త్ర చికిత్స తరువాత మెరుగైన రికవరీకి మణిపాల్ హాస్పిటల్ పూర్తి స్థాయిలో సేవలను అందిస్తోంది అని తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ నందు కాలేయ మార్పిడి చేయించుకున్న 60మంది రోగులలో 13 మంది రోగులు కొత్తగా ప్రారంభించిన ఈ ఆర్ ఏ ఎస్ ద్వారా చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు కూడా కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

మహిళోద్ధారకుడు కందుకూరి

జయంతి సదస్సులో వక్తలు

నివాళులర్పిస్తున్న మధు, సత్యవతి, స్వరూపరాణి, తదితరులు

విజయవాడ : మహిళల ఉద్ధరణకు, సమాజంలో పాతుకుపోయిన మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా కందుకూరి వీరేశలింగం సాగించిన ఉద్యమం స్ఫూర్తిదాయకమని రచయిత్రి, విశ్రాంత అధ్యాపకురాలు వేమూరి సత్యవతి అన్నారు. కందుకూరి వీరేశలింగం 177వ జయంతి సందర్భంగా మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన బుధవారం నగరంలోని బాలోత్సవ భవన్లో ఓ.పావని అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సత్యవతి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆనాటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్త్రీ విద్య కోసం కందుకూరి చేసిన ఉద్యమం గురించి వివరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ ఉద్యమించారని తెలిపారు. మహిళలంతా సామాజిక కట్టుబాట్ల నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఎంబివికె ట్రస్టు ఛైర్మన్ పి.మధు మాట్లాడుతూ సామాజిక కట్టుబాట్లు, సాంప్రదాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వైతాళికుడు కందుకూరి అన్నారు. స్త్రీ చదువు కుంటేనే, కట్టుబాట్లకు వ్యతిరేకంగా పోరాడితేనే వారికి విముక్తి అని ఆనాడే గుర్తించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఎంబివికె బాధ్యులు కె.స్వరూపరాణి మాట్లాడుతూ ఒక్క అక్షరం లక్ష మెదళ్లకు కదలిక అన్న మాటకు నిలువెత్తు నిదర్శనం కందుకూరి అని కొనియాడారు. కత్తి కంటే కలం పదునైనదని నిరూపించిన అక్షర యోధుడు కందుకూరి అన్నారు. ఈ సందర్భంగా వీరేశలింగం జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంబివికె నుండి కె.గీత, నందిని, గాయత్రి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

రోగులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వాసవ్య మహిళా మండలి కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమం ది లివ్ లవ్ లాఫ్ ఫౌండేషన్, హెచ్ఐఎల్‌సి కె బిర్లా గ్రూప్ వారి సహకారంతో గత సంవత్సరం కాలంగా ఇబ్రహీంపట్నం మండలం రూరల్ గ్రామాల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమం ప్రాజెక్టు కోఆర్డినేటర్ కేశవ తెలిపారు. ట్రీట్మెంట్‌లో భాగంగా కౌన్సెలింగ్, గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య సదుపాయం, మొబైల్ మెడికల్ క్యాంపులు వంటివి చేపడుతున్నట్లు తెలిపారు. గత 12 నెలల కాలంలో సాధారణ మానసిక, తీవ్ర మానసిక అనారోగ్యాలకు వైద్యం అందించేలా ప్రభుత్వ సేవలకు, ప్రజలకు ఒక వారధిలా పనిచేస్తూ 480 మందికి (ఆందోళన, డిప్రెషన్, మత్తు పదార్థాలకు బానిసవ్వడం, ఆత్మహత్య ఆలోచనలు, వంటివి) సేవలు అందించిందన్నారు. గడచిన వారంలో నిమ్రా హాస్పిటల్ సహకారంతో వాసవ్య మహిళా మండలి ఉచిత సైకియాట్రీ మొబైల్ మెడికల్ క్యాంపు కేతనకొండ కొటికలపూడి కాచవరం గ్రామాలలో నిర్వహించింది. ఆ క్యాంపులో చూయించుకున్న మందులు కొనలేని మానసిక వ్యాధిగ్రస్తులకు రూ.50 వేలు విలువ చేసే మందులు సేకరించి ప్రాజెక్టు బెనిఫిషరీలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమం ప్రాజెక్టు కోఆర్డినేటర్ కేశవ, వాసవ్య మహిళా మండలి ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : మున్సిపాల్టీల్లో ఏళ్ళ తరబడి సేవలందించి మరణించిన వారి, అనారోగ్యంపాలై మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల, ఆప్కాస్ ద్వారా రిటైర్ అయిన వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేశారు. దీనితో కార్మికుల వయోపరిమితి 62 ఏళ్ళకు పెంచాలని, గ్రాట్యూటీ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మారిపోగు నాగరాజు, పుల్లారావు కృష్ణవేణి బాబురావు విజయమ్మ కార్మికులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం, మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

పజాశక్తి - జగ్గయ్యపేట : షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని, మొక్కజొన్నలను రైతు సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నియోజకవర్గ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ ప్రభుత్వం తడిసిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదని అన్నారు. ఎరువులు, విత్తనాలు, కౌలు రేట్లు పెరిగిపోయాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో 1010, 1001 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, హెచ్ఎంటిలు, సన్న రకానికి చెందిన ధాన్యాన్ని కొనడం లేదని దీంతో రైతులు దళారులకు తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట కృష్ణ, షేక్ గౌస్ మియా, రైతులు భాస్కర్, పల్లెబోయిన ఉమా, పోటు సురేంద్ర, కాకనబోయిన ముక్కంటి, శరణు నరసింహారావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పారేపల్లి సాయిబాబు బుధవారం నందిగామ గాంధీ సెంటర్‌లో ప్రజలకు పుచ్చకాయలు, మజ్జిగ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు 12 నెలలపాటు ప్రతినెలా 16 వ తారీఖున 12 కార్యక్రమాలు చేయటం జరుగుతుందని తెలిపారు. గాంధీ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాదచారులకు, మహిళలకు పుచ్చకాయ ముక్కలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, పరిశె మల్లికార్జునరావు, పులిపాటి సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ నూతన బ్యాచ్‌లు ప్రారంభం

విజయవాడ : ఇంటర్, టెన్త్ పరీక్షలు పూర్తి చేసుకొని వేసవిలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలనుకునే వారికోసం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో నూతన బ్యాచ్‌లు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత 9 సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో జాబ్ ఓరియంటెడ్, అతి తక్కువ ఫీజుతో కొనసాగుతున్నాయని తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, డిటిపి, ఫోటోషాప్ కొరెల్, ట్యాలీ, సి ల్యాంగ్వేజ్, కోర్సులను నేర్చుకోవాలని ఉత్సాహం ఉన్నవారు ఎంబివికె కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ బాధ్యులను నేరుగా గానీ, ఫోన్ నెంబర్ 9014541958, 94900 98042ను గానీ సంప్రదించాలని సూచించారు. వెంటనే రిజిస్టర్ చేసుకోగలరని ఎంబివికె కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ బాధ్యులు టి.క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.

నిత్యను సన్మానిస్తున్న ఎంఇఒ నరసింహారావు

ఎదుగుదలకు ప్రాంతం అడ్డుకాదు

ప్రజాశక్తి - గంపలగూడెం : శ్రమిస్తే ఎదుగుదలకు ప్రాంతాలు అడ్డురావని గంపలగూడెం మండలం విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు. ఇటీవల జరిగిన నవోదయ పోటీ పరీక్ష ఫలితాల్లో మండలంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న దుందిరాలపాడు ఎంపిపి ఎస్ పాఠశాల నుండి మేడుగు నిత్య విజేతగా నిలిచింది. బుధవారం స్థానిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ నిత్యను సత్కరించి మాట్లాడారు. కార్యక్రమాలు ఆ గ్రామ సర్పంచ్ బంక బాబురావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నవధాన్యాలతో భూమికి పోషణ

ప్రజాశక్తి - తిరువూరు : నవధాన్యాలు భూమిలో వేయడం వల్ల భూమికి కావలసిన పోషకాలను అందుతాయని వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. తిరువూరు వెలుగు కార్యాలయంలో పిఎండిఎస్ సామూహి కంగా తయారు చేసిన 30 రకాల నవధాన్యాలు కిట్లును ఆమె బుధవారం పరిశీలించారు. 365 రోజులు భూమిని పచ్చని పంటలతో ఉంచడం వల్ల భూమి భూతాపానికి గురికాకుండా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వాణి, నాగేశ్వరమ్మ అసి స్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శేఖర్ వాణి, ప్రశాంత్, సతీష్, చిదంబరం, స్వాతి, మండల ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
గురువారం 17 ఏప్రిల్ 2025

దేవాలయం చెరువుకు వేలంపాట

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం, పెదకళ్లేపల్లి గ్రామంలో ఉన్న దుర్గానాగేశ్వర స్వామి దేవస్థానం చెరువులో చేపలు పట్టుకోవడానికి బుధవారం వేలం పాట నిర్వహించారు. చెరువులో చేపలు పట్టుకుని నీరు తోడి అప్పగించుటకు పెద్ద కళ్ళేపల్లికి చెందిన మారుబోయిన పవన్ కళ్యాణ్ 21,501 రూపాయలకు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. వేలం పాట కార్యక్రమాలు పాట దారులు, గ్రామస్తులు, భక్తుల సమక్షంలో డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, మోపిదేవి సకలేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో జే ప్రవీణ దేవస్థానం సిబ్బంది నిర్వహించారు .

గెలుపొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

సజావుగా న్యాయవాదుల సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం న్యాయవాదుల సంఘ ఎన్నికలు సజావుగా సాగాయి. న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది డి. పోతురాజు తమ సమీప అభ్యర్థులైన బూరగడ్డ అశోక్, తుంగల హరిబాబు పై 53 వోట్లు ఆధిక్యంతో విజయం సాధించారు. ఉపాధ్యక్షు లుగా రెడ్డెొతు రమణారావు తమ సమీప ప్రత్యర్థులైన మహమ్మద్ మస్తాన్, కుంపటి ప్రసాద్ ల పై 87 వోట్లు ఆధిక్యంతో గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా సాయన్న సుధాకర్ తమ సమీప ప్రత్యర్థులైన సిద్ధినేని సత్యసాయి బాబు పై 59 వోట్లు ఆధిక్యంతో గెలుపొం దారు. కోశాధికారిగా పసుమర్తి సూర్యప్రకాశరావు తమ సమీప ప్రత్యర్థి ఉష రాధాకృష్ణమూర్తి పై142 వోట్లు ఆధిక్యంతో గెలుపొందారు. సహాయ కార్యదర్శిగా గాదె శామ్యూల్ తన సమీప ప్రత్యర్థి అద్దేపల్లి నిరంజన్ రావు పై 191 వోట్లు ఆధిక్యంతో గెలుపొందారు. లైబ్రరీ కార్య దర్శిగా జి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది విజయమూరి శివరాం వ్యవహరించారు. ఎన్నికల నిర్వహణలో న్యాయవాదులు సాయిబాబు, సత్యనారాయణ , సిబ్బంది సహకరించారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెనమలూరు నియోజకవర్గంలో సుమారు రూ.26 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టా మని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. సాయిపురంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం భవనానికి శంకుస్థాపన చేసి, సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సాయిపురంలో సంవత్సర కాలంలో రూ.3.65 కోట్లతో అభివృద్ధిపనులు చేపట్టామన్నారు. ఎగినపాడు నుంచి సాయిపురం మీదుగా ముదునూరు వరకు ఆర్అండ్బి రోడ్డు, సాయిపురం మద్రివాడ రోడ్డు అభివృద్ధి జరిగిందన్నారు. రోడ్లపై దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు నడిపి ధ్వంసం చేయకుండా గ్రా మస్తులు కాపాడు కోవాలన్నారు. పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన సీతారా మాంజనేయులు అభినందనీయులన్నారు. సర్పంచ్ జాన్బాష ఎంపీపీ చీలి కల్పన, బొళ్లపాడు ఎంపీటీసీ గంగారత్నం, ఎంపీడీఓ శేషగిరిరావు, వి సత్యనారాయణ, కుటుంబరావు, జబర్దపూడి సర్పంచ్ శేషవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు : ఎంఎల్ఎ

వేసవి తాగునీటి సమస్యపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలో తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాలలో త్రాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గం లోని ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న రక్షిత మంచినీటి చెరువులన్నీ పూర్తిస్థాయిలో నింపాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు అనువైన పనులపై సమీక్ష నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజన్ 2047 నియోజకవర్గం స్థాయి డాక్యుమెంట్ తయారీ వసతి గృహాల మరమ్మత్తులపై చర్చించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ డిఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు జి సుధా ప్రవీణ్, ఎం మరియాదేవి, జె స్వర్ణ భారతి, డాక్టర్ ఏవి రమణ, డివి సుబ్బారావు పాల్గొన్నారు.

సింగలూరులో సోలార్ వినియోగం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సోలార్ విద్యుత్ వినియోగం గుడ్లవల్లేరు మండలంలోని సింగలూరు గ్రామస్తులు శర వేగంగా వినియోగించుకుంటున్నారు. ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా గ్రామంలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్‌ను ఇంటింటికీ బిగిస్తున్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్యానెల్స్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన విద్యుత్ ఏఈ ఎస్.వరకుమార్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సింగలూరు గ్రామమంతటా సోలార్ విద్యుత్ వినియోగానికి తమ శాఖ ఎస్ఈ ఎం.సత్యానందం, ఈఈ జి.వి.శ్రీనివాస్ కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ఆదేశాల మేరకు సోలార్ వినియోగదానికి ముందుకు వచ్చే ప్రతి లబ్ధిదారునకు రాయితీని అందించేందుకు తమ శాఖ తరపున సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

గ్రాడ్యుయేషన్ పట్టాను అందజేస్తున్న కళాశాల కార్యదర్శి వేములపల్లి

వికెఆర్ అండ్ వినఎస్‌బిలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక వికెఆర్ అండ్ వివిఎస్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ.సి.టి అకాడమీ హెడ్ ఎస్.దినకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధిని సృష్టించే వారిగా ఎదిగేందుకు తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శి వేములపల్లి కోదండరామయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు యూనివర్శిటీ పాఠ్యాంశాలతో పాటు వారి వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందేలా పర్సనాల్టీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ లాంగ్వేజెస్, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణనిస్తున్నామన్నారు. వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.ఎస్.హెచ్.వి ప్రసాదరావు, డీన్స్ పాల్గొన్నారు.

చెరువుల్లో నీరు నింపుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కాలువల ద్వారా అందించే నీటిని గ్రామపంచాయతీ మంచినీటి చెరువుల్లో సక్రమంగా నీటిని నింపుకోవాలని జల వనరుల శాఖ కవుతరం సెక్షన్ అసిస్టెంట్ ఎ.ఇ వల్లూరి లక్ష్మీదేవి బుధవారం తెలిపారు. లోయర్ పుల్లేరు, బంటుమిల్లి కాలువ అనుబంధం కాలువల పరిధిలోని గ్రామాల మంచినీటి చెరువులు నింపుకునేందుకు ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఆ గ్రామ మంచినీటి చెరువులకు సంబంధించి బోధలు ఎటువంటి ఆటంకం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెరువులు నిండిన తర్వాత సమృద్ధిగా నిండినట్లుగా లిఖితపూర్వకంగా ఇరిగేషన్ కార్యాలయం నందు కు తెలియపరచవలసిందిగా ఆమె కోరారు.

సెయింట్ జాన్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండలంలోని స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో యూకేజీ పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలోకి అడుగుపెడుతున్న 140 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం బుధవారం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సాబుజాన్, రూనీ, యూ కేజీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదించారు. డైరెక్టర్ సాబుజాన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారు మరెన్నో విజయాలు సాధించేలా ప్రోత్సహించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెమొంటో అందించారు.

ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో మొక్కల నాటే కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః అంటూ మొక్కల పెంపకం కంటే మించిన గొప్ప పనేదిలేదని స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికి ముందుగానే రహదారి మార్గాలు, విద్యాసంస్థలు, కాలువలు, చెరువుల గట్ల పైన మొక్కలను విరివిగా నాటి పచ్చదనం పెంపొందించుటకు చిత్తశుద్ధితో సజావుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మేజర్ గ్రామపంచాయతీలలో రహదారులను గుర్తించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించే బాధ్యతను గ్రామపంచాయతీలో ఒకరికి అప్పజెప్పాలని వారికి 3 సంవత్సరాల కాలం పాటు ఉపాధి హామీ పథకం వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో కనీసం 25 సెంట్లకు పైగా ఉన్న స్థలాన్ని గుర్తించాలని అక్కడ పల్లె వనాల అభివృద్ధికి చొరవ చూపాలన్నారు.జిల్లాలో గుర్తించిన 196 పాఠశాలల్లో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. జిల్లాలోని 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను ప్రహరీలు ఉన్న నాలుగు కళాశాలల్లో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల ప్రాంగణాలతోపాటు వాటికి అనుకుని ఉన్న స్థలాల్లో కూడా మొక్కల పెంపకం చేపట్టాల న్నారు. .ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, డీఈవో పీవీజే రామారావు, బీసీ సంక్షేమ అధికారి రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

నిమ్మగడ్డ శశికళకు సన్మానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళకు జిల్లా ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డును అందుకున్నట్లు జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్ బుధవారం తెలిపారు. లయన్స్ క్లబ్ 27 వ జిల్లా కన్వెన్షన్ విజయవాడ లోని అమ్మ కల్యాణ మండపంలో ఇటీవల జరిగింది. 2024-2025 లయనిస్టిక్ సంవత్సరంలో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అయిన నిమ్మగడ్డ శశికళకు జిల్లా ఉత్తమ అధ్యక్షురాలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను లయన్స్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

విస్సన్నపేటలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం విస్సన్నపేట అగ్నిమాపక కేంద్ర సిబ్బంది మూడో రోజు పురస్కరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గంధం అపార్ట్‌మెంట్‌లో ఉన్న నివాసితులకు అగ్ని ప్రమాదాల సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గంధం అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఫ్లాట్ ఓనర్స్ అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. **కంచికచర్ల :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు అధ్వర్యంలో కంచికచర్ల, గొట్టుముక్కల రోడ్డులోని పలు అపార్టుమెంటులో అవగాహన కల్పించారు. అగ్ని మాపక గోడ పత్రిక, కరపత్రిక పంచడమే కాకుండా ప్రజలకు మహిళలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు. గొట్టుముక్కల రోడ్‌లో కూరగాయల షాపులు, చిల్లర దుకాణాలు, షాపు దారులకు ముందు జాగ్రత్త చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె ప్రవీణ్ కుమార్, కె.జయరాం, జి.శేఖర్ బాబు, ఎం.శ్రీనివాసరావు, ఎం.అశోక్, షేక్ తాజుద్దీన్, బి.సంజయ్ వర్మ, జి.రాజశేఖర్, జీవి నరస్సయ్య, షేక్ సుభాని, ఎస్.శ్రీనివాస్, జి.జీవన్, పాల్గొన్నారు. **మైలవరం :** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అగ్నిమాపక అధికారి ఎం.గౌతమ్ అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మైలవరంలోని గూడవల్లి రాజ్యలక్ష్మి టవర్స్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. గౌతమ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వస్తే వెంటనే సిలిండర్ను ఆఫ్ చేయాలని సూచించారు. కరెంటు ద్వారా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్‌లు పి.రాజారత్నబాబు, ఐ.బాలాజీ, డ్రైవర్ ఆపరేటర్స్ ఎన్.పాపయ్య, వి.ఉదయ్ కుమార్, ఎన్ వివి ప్రసాద్, రవిబాబు, వెంకటేష్ నాయక్, తిరుపతి రావులు పాల్గొన్నారు.

16వ ఆర్థిక సంఘం
నిధుల కేటాయింపుపై అభిప్రాయాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నీతి అయోగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు గూర్చి ఈనెల 17 నుండి వ తేదీ నుండి తిరుపతిలో జరిగే సమావేశంలో పాల్గొనడానికి ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న ప్రతినిధిగా ఎంపికైన సందర్భంగా ప్రజా సమస్యలపై పలువురు అధికారులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండల పరిధిలోని ప్రధాన సమస్యలను సామాజిక కార్యకర్తలు, సర్పంచ్ ఎంపిటిసిల నుండి, గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను అధికారుల నుండి క్షుణ్ణంగా తెలుసుకుని ఆయా సమస్యలపై ఈనెల 17 నుండి జరగబోయే 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయిం పుల సూచనల సేకరణ కార్యక్రమం నీతి అయోగ్ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో

అభిప్రాయ సేకరణలో పాల్గొన్న అధికారులు

జరుగుతుందని ఈ కార్యక్రమంలో తనకు వచ్చిన విషయాలను ఆ కార్యక్రమంలో తెలియజేస్తానన్నారు. విటిపిఎస్ బూడిద కాలుష్యాన్ని గూర్చి నీతి అయోగ్ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కాంట్రాక్టు టెండర్ ధరకు పన్నులు కూడా కలిపి చెల్లించాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్‌రావు, టిడిపి తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, బండి వెంకట్రావు, జనసేన నాయకులు బొలియశెట్టి శ్రీకాంత్ బూడిద కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

షాపు యజమానితో కలిసి

విద్యుత్ స్మార్ట్ మీటర్‌ను అడ్డుకున్న సిపిఎం నేతలు

కొత్త మీటరు స్థానంలో తిరిగి పాత మీటరు ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ ఏర్పాటును సిపిఎం నేతలు అడ్డుకున్నారు. గ్రామంలోని పోల్‌రెడ్డి తిరుపతిరెడ్డి కిరాణా షాప్‌కు బుధవారం స్మార్ట్‌మీటర్‌ను బిగిస్తుండగా షాప్ యజమానితో కలిసి సిపిఎం నాయకులు అడ్డుకున్నారు. షాపుకు బిగించిన స్మార్ట్ మీటర్‌ను తొలగించి మళ్లీ పాత మీటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి మాట్లాడుతూ తాము అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ద్వారా భారం మోపాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం రకరకాల పేర్లతో వేసిన విద్యుత్ భారాలతో కుంగిపోయిన ప్రజలు చంద్రబాబు మాటలతో ఊరట చెందారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ రంగానికి సంబంధించి కొన్ని కీలక అంశాలపై తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారానికి వస్తూనే ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసిందని, వీటిలో విద్యుత్ రంగం చాలా ముఖ్యమైనదని అన్నారు. మంత్రి నారా లోకేష్

పోస్టరు అంటిస్తున్న నాయకులు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని మర్చిపోయారని విమర్శించారు. షాపులకే కాదు ఇళ్లకు సైతం స్మార్ట్ మీటరు పెట్టటాన్ని సిపిఎం వ్యతిరేకిస్తోందని అన్నారు. విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని ఉపసంహరించు కోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం "మా ఇంటికి స్మార్ట్ మీటరు పెట్టొద్దు, కరెంట్ ఛార్జీలు తగ్గించండి" నినాదంతో ఉన్న వాల్ పోస్టర్‌ను సిపిఎం నేతలు గోడకు అంటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట కృష్ణ, షేక్ గౌస్‌మియా, పుట్ట హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల, పెనుగంచిప్రోలులో ప్రజాదర్బార్

కంచికచర్లలో వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఏ సౌమ్య

పెనుగంచిప్రోలులో వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ, గృహ నిర్మాణాలు, కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రజల వద్దకే నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, రెవెన్యూ అధికారులు ఎక్కడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో వచ్చే ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, తహశీల్దార్ మానస, ఎంపిడిఒ లక్ష్మీ కుమారి, ఇఒఆర్‌డి శ్రీనివాస్, సర్పంచ్ వేల్పుల సునీత పాల్గొన్నారు. **వత్సవాయి :** పెనుగంచిప్రోలు మండలం పాత సినిమా హాల్ సెంటర్ జమ్మిచెట్టు సెంటర్ రామాలయం వద్ద గల ఫంక్షన్ హాల్‌లో ప్రజాదర్బార్ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఎంఎల్ఏ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్య కూడా త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్లో మొత్తం సమస్యలు 112 రాగా రెవెన్యూ విభాగంలో 33, పెన్షన్లు 24, స్థలాలు 26, రేషన్ కార్డులు 8, ఇతర సమస్యలు 21 అర్జీలు వచ్చాయి.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

మైలవరం ప్రాజెక్టు ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. తుమ్మల పాలెం 2 అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రమాదేవి పాల్గొని అంగన్వాడీ కేంద్రంలో రెఫెరల్ అవగాహన కార్యక్రమం గూర్చి వివరించారు. పిల్లలకు బరువులు ఎత్తులు చూడటం ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఎంఎల్‌హెచ్‌పిడి విజయ్ కుమారి మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పిల్లలను బరువు తగ్గిన పిల్లలను న్యూట్రిషన్ రిహాబిటేషన్ సెంటర్‌కు ముందస్తుగా రెఫర్ చేయడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత శివలక్ష్మి కోటేశ్వరి అంగన్వాడీ సహాయకురాలు సువర్ణ రాజేశ్వరి బాయి లబ్ధిదారులు పాల్గొన్నారు. **వత్సవాయి :** ప్రతి గర్భిణీ ఆరోగ్య సూత్రాలపై తప్పకుండా పాటించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీ భార్గవి అన్నారు. వత్సవాయి మండలంలోని దబ్బాకుపల్లి గ్రామంలో రెండు నాలుగు అంగన్వాడీ కేంద్రంలో చిలకలు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి లక్ష్మీ భార్గవి ఎసిడిపిఒ నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ బీబీ.జాన్ ఆధ్వర్యంలో ఏడో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగిస్తే ఆరోగ్యం వంతులుగా, చలాకీగా ఉండి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎంఎస్‌కె, ఎంల్ హెచ్‌పి, ఆశలు, తల్లులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానికంగా ఉన్న 64 సెంటర్‌లో ఈ అవగాహన సదస్సు జరిగింది. అందులో భాగంగా బాలింతలు గర్భిణీలు, పిల్ల తల్లులు, కిశోర బాలికలు, తదితరుల ను సమీకరించి బాల సంజీవని కిట్టు పై అవగాహన కల్పించారు. అందులో రాగిపిండి, అటుకులు, చెక్కిలు, డ్రై ఫ్రూట్స్, బెల్లం, కందిపప్పు, ఆయిల్,రైస్ తదితరాలతో కూడి ఉంటుంది. వీటిని వాడే విధానాన్ని సదరు ఐసిడిఎస్ కేంద్రం కార్యకర్త ఎ.నాగమణి వివరించారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని సెంటర్ల కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలి

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో దళితుల స్మశాన వాటికకు ప్రహరీ గోడ, షెడ్డు నిర్మించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నంద్రు వెంకటేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెల్లంకిలో దళితుల స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేక ఆక్రమణలకు గురౌ తుందని, మహిళలకు దుస్తులు మార్చుకోవడానికి ఇబ్బం దులు పడుతున్నారని, తక్షణమే షెడ్డు నిర్మించాలని కోరారు. ప్రహరీ, షెడ్డు విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని, ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రెయిన్‌బో షూమార్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల పద్మావతి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్ బో షు మార్ట్‌ను జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మధుబాబుకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కాశీ కిషోర్, షేక్ సత్తార్, పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్, న్యాయవాది సామినేని రాము, పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తిరువూరు : కేన్సర్ వ్యాధితో డ్రైవాష్ లాండ్రి నిర్వహిస్తున్న నగారపు గిరిబాబుకు మహబూబ్ అభీధ ఖాతం ఆర్థిక సహాయం అందజేశారు. తిరువూరు స్టేట్ బ్యాంక్ ఏరియాలో డ్రైవాష్ లాండ్రి నిర్వహిస్తున్న నాగరాజు మూడు నెలల నుండి కేన్సర్‌తో బాధపడుతూ విజయవాడ మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గిరిబాబు భార్య, ఇద్దరు పిల్లలను లాండ్రి వృత్తి చేసుకుంటూ పోషిస్తున్నాడు. ఆర్థికంగా వైద్యానికి ఇబ్బందులు పడుతుండటంతో సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న హైదారాబాద్‌లో ఉంటున్న తిరువూరు వాసి మహబూబ్ అభీధ ఖాతం స్పందించి రూ.25 వేలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు.

న్యాయవాది పసుపులేటికి సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పెనుగంచిప్రోలు జాతరలో జరిగిన ఘర్షణలో అక్రమంగా అరెస్టై 22 రోజులు పాటు మచిలీపట్నం సబ్ జైల్లో ఉండి బెయిల్‌పై విడుదలైన సందర్భంగా వారి బెయిల్‌కి సహరించిన ప్రముఖ న్యాయవాది రాష్ట్ర వైసిపి లీగల్ సెల్ నాయకులు పసుపులేటి సత్య శ్రీనివాసరావును పలువురు సత్కరించారు. ఆయనను సత్కరించిన వారిలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, పెనుగంచిప్రోలు బాధిత యువకులుఉన్నారు.

వ్యాధి నివారణ కార్యక్రమం పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలో బుధవారం గ్రామ పచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన వ్యాధి నివారణ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోతిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోతి బాబు మాట్లాడుతూ రెగ్యులర్‌గా జరిగే వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, చిన్నపిల్లలు, వృద్ధులు గర్భిణులు మధ్యాహ్నం సమయంలో బయటకు రావద్దని, ఒకవేళ తప్పనిసరిగా బయటికి రావాల్సి వస్తే వారి వద్ద నీళ్ల బాటిల్, గొడుగు, తలకు టోపీ ధరించి మాత్రమే రావాలని, రోడ్డుపై దొరికే తిను బండరాలను తినవద్దని, వేసవికాలంలో తమ ఆరోగ్యమును కాపాడుకోవాలని కోరారు.

ఇంద్రకీలాద్రిపై భారీ చోరీ

- కారులో ఆభరణాలు మాయం
- కొండపై పనిచేయని సిసి కెమెరాలు

ప్రజాశక్తి - డెస్క్ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై హైదరాబాద్‌కు చెందిన భక్తులు నిలువుదోపిడీకి గురయ్యారు. కారులో ఉంచిన 272 గ్రాముల బంగారం చోరీకి గురైంది. ఘాట్ రోడ్డు ఓంకారం టర్నింగ్ పాయింట్ వద్ద కారులో ఉంచిన 25 కాసుల బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. హైదరాబాద్ నుంచి అమలాపురంలో జరిగే పెళ్లికి వెళ్తూ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు దర్శనం పూర్తి చేసుకుని వచ్చేసరికి నగలు మాయం అయ్యాయి. దుర్గగుడిలో అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల నగలు చోరీకి గురైన ఘటనపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. ఈ క్రమంలో కొండపై సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వెలుగు చూసింది. కారులో ఉన్న లగేజీ ఎలా ఉన్నది అలాగే ఉండగా ఆభరణాలు ఉన్న బ్యాగ్ మాత్రం మాయమైంది. మొత్తం 272 గ్రాముల బంగారం చోరీకి గురైన ఘటనపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన స్థిరాస్తి వ్యాపారి అచంట దుర్గారావు మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి అమలాపురంలో జరగనున్న పెళ్లికి హాజరయ్యేందుకు కారులో వచ్చారు. అమలాపురం వెళ్లే దారిలో దుర్గమ్మను దర్శనం చేసుకుందామని ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి వచ్చారు. ఘాట్ రోడ్డు ఓంకారం మలుపు వద్ద కారును పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లారు. వారు క్యూ లైన్లలోకి వెళ్లిన సమయం అమ్మవారికి నివేదన చేసే సమయం కావడంతో దర్శనం నిలిపేశారు. దీంతో వారంతా క్యూలైన్లలో రెండు గంటల పాటు ఉండి పోవాల్సి వచ్చింది. కారు ఎక్కువ సేపు పార్క్ చేసి ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తి డోర్ అద్దం కూడా పగలకొట్టకుండా తలుపులు తెరిచి కారు లోపల ఉన్న బంగారు ఆభరణాలను అపహరించాడు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని బాధిత కుటుంబం సభ్యులు చెబుతున్నారు. కారు డోర్ తాళం వేయడం మరిచిపోవడంతో చోరీ జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

పని చేయని సిసి కెమెరాలు

దుర్గగుడి ప్రాంగణంలో భారీ చోరీ జరిగినట్టు సమాచారం అందడంతో పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రైం డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వేలి ముద్రలను క్లూస్ సిబ్బంది సేకరించారు. ఈ క్రమంలో దుర్గ గుడిపై భద్రతా వైఫల్యాలు వెలుగు చూశాయి. టీడీపీ తర్వాత ఏపీలో అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే దుర్గగుడిపై భద్రతా వైఫల్యం వెలుగు చూసింది. ఘాట్ రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయని విషయం వెలుగు చేసింది. వీటి నిర్వహణకు భారీగా ఖర్చు చేస్తున్నా ఉపయోగం మాత్రం లేకుండా పోయింది. ఘాట్ రోడ్డు ఓంకారం మలుపు వద్ద సీసీ కెమెరాలు గత కొంతకాలంగా పని చేయడం లేదని పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలను పర్యవేక్షించేందుకు గతంలో ప్రత్యేకంగా సిబ్బంది ఉండేవారు. వన్‌టౌన్ పోలీసులు, దేవస్థానం సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ ఉద్యోగులు సమన్వయంతో సీసీ కెమెరాలను పర్యవేక్షించేవారు. ఆలయ పరిసరాల పర్యవేక్షణ బాధ్యత తమది కాదని ఎవరికి వారు తప్పుకోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. దుర్గగుడిలో జరిగే ప్రతి ఉత్సవంలో పెత్తనం చేసే పోలీసులు ఆలయ భద్రత విషయాన్ని మాత్రం విస్మరించడం విమర్శలకు దారి తీస్తోంది. ఆలయ వ్యవహారాల్లో వేలు పెడుతూ అసలు బాధ్యతలు మాత్రం గాలికొదిలేశారనే ఆరోపణలు విజయవాడ పోలీసులపై ఉన్నాయి.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామ పంచాయతీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రతి మూడవ బుధవారం శ్రీకాకుళం గ్రామస్తుల సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. గుడివాడకు చెందిన డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి వైద్యాధికారులచే ఈ వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 125 మంది రోగులను పరీక్షించి ఉచితంగా హోమియోపతి మందులు అందజేశారు.

కళా రంగానికి కలికితురాయి బళ్లారి రాఘవ

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : తన యావజ్జీవితాన్ని, ప్రజాకళలకే అంకితం చేసిన బళ్ళారి రాఘవ ధన్యజీవి అని ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు ఆకురాతి జగన్మోహన రావు అన్నారు. స్థానిక సిఐటియూ కార్యాలయంలో సాహితీ స్రవంతి, ప్రజానాట్య మండలి, సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తాడిపత్రి రాఘవాచార్యులు (బళ్ళారి రాఘవ) 79వ వర్ధంతి సభకు యలమర్తి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాది ఆంగ్ల, తెలుగు నాటక ప్రదర్శన లిచ్చి తెలుగు నాటకానికి అంతర్జాతీయ ఖ్యాతిని రాఘవ తెచ్చారన్నారు. ప్రజా నాట్యమండలి ద్వారా, పరిమిత ఆహార్యంతో, ప్రజాసమస్యలను ఎత్తిచూపుతూ, ప్రజలను చైతన్య పరచటంలో గరికపాటి రాజారావు, రాఘవల కృషి శ్లాఘనీయమన్నారు. సభానంతరం, ప్రదర్శించిన, చిన్నారి ఆలూరి నాగశ్రీ నివేదిత భరత నాట్యం, "చాణక్య"ఏక పాత్ర (అవిర్నేని వేంకటేశ్వరరావు), అల్లూరిసీతారామరాజు ఏకపాత్ర (ఉప్పాలకోటేశ్వరరావు) లు, సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సీనియర్ నటులు బండారు రాధాకృష్ణ, కోటేశ్వరి, రేరాజు, ప్రజానాట్యమండలి జిల్లా నేతలు, కొండలబాబు, కాశిం, వీరమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సి.పి.రెడ్డి, లక్ష్మణ, కొండ సాహితీస్రవంతి అధ్యక్ష, కార్యదర్శులు లంకా సురేంద్ర, మాల్యాద్రి పాల్గొన్నారు.

24న సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ధర్నా

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఈనెల 24వ తేదీన మచిలీపట్నం కలెక్టరేట్ కార్యక్రమం ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికులంతా పాల్గొనాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు తెలిపారు. బుధవారం అవనిగడ్డలో టిడిపి కళ్యాణమండపం ఎదుట విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు . అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అయితే సంక్షేమ బోర్డును 10 నెలలైనా పునరుద్ధరించకపోవడంతో ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తో పాటు ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్లు కూడా పాల్గొని విజయవంతం చేయాలని వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏం డి కరిముల్లా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాదాసు కుమార్, పెనుమూడి చంద్రశేఖర్ పాల్గొన్నారు

తోట్లవల్లూరు మండలంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. తోట్లవల్లూరు పిహెచ్సి వైద్యాధికారిణి 2 ఎస్. మాధవి పాల్గొని పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని,శిశువులు పుట్టిన తర్వాత వెయ్యి రోజుల లోపు బలమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. గరికపర్రు అంగన్వాడి కార్యకర్తలు పి.కే.డివి. లక్ష్మి, ఎం.రత్న కుమారి,ఎన్. అనురాధ, పి. లక్ష్మీ తిరుపతమ్మ, వివో ఏ నాగలక్ష్మి,ఎఎన్ఎం పి.లావణ్య, జి. ఎన్. రాజేశ్వరి, డి.భారతి, ఆశాలు కె.సలోమి, టి.అరుణ కుమారి పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని యనమలకుదురు గ్రామంలో 12వ అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ పక్షోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులు పోషన్ ట్రాకర్‌లో స్వయంగా వారు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే కళ్యాణి వర్మ,మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె కాసిం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరంకి అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోరంకి అంగన్వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంకిపాడు ప్రాజెక్టు అధికారి కే బేబీ సుకన్య గర్భిణులకు జాగ్రత్తలు వివరించారు. సూపర్వైజర్ జి విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

కోసూరులో పోషణ్ పక్వాడ

ప్రజాశక్తి మొవ్వ :మొవ్వ మండలంలోని కోసూరులోని పంచాయతీ కార్యాలయంలో పోషణ పక్వాడ్‌పై అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. పిల్లల్లో ఊబకాయం వలన కలిగే అనర్ధాలు గురించి వచ్చే నష్టాన్ని, గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లులకు, అవగాహన కార్యక్రమం కల్పించామని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వై పుణ్యవతి, పంచాయతీ సెక్రెటరీ ఎం సూర్య మూర్తి, మహిళా పోలీస్ జి చైతన్య కుమారి పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : పోషణ ట్రాకర్ యాప్ ద్వారా గర్భిణులు, బాలింతలకు ఇచ్చే పోషణ విలువలు తెలుసుకోవచ్చని అంగన్వాడి సూపర్వైజర్ ఎం ఝాన్సీ రాణి అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని కష్టాపురం కొత్త హరిజనవాడలో పోషణ యాప్‌పై తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గర్భిణీలు ఆకుకూరలు ఎక్కువ తినాలని, వేసవికాలం తాగునీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కష్టాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బస్సులమ్మ, అంగన్వాడీ టీచర్స్ ఆనందకుమారి, వీరకుమారి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉచిత మజ్జిగ కేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-గుడివాడ : వ్యాపారంతో పాటు సేవా గుణాలుండటం అభినందనీయమని, ప్రతి ఏడాది స్థానిక శ్రీకృష్ణ ఎంటర్ ప్రైజెస్ అధినేత పల్లపోతు వెంకట నాగబాబు ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏ.డి.ఏ నిమ్మగడ్డ రమాదేవి అన్నారు. బుధవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 5 వేలమందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.అనంతలక్ష్మీ, శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్, గంగాధరరావు, పుట్టి రాజు, దొండపాటి అర్జున్, మరగాని సాయి పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మన ఇల్లు మన గౌరవం పథకం లో భాగంగా ఇంటి నిర్మాణాలు చేసుకునే పిఎం 1.0 లబ్దిదారులకు గత నెల 20 నుండి 28 వరకు నిర్వహించిన ఎఫ్ఎ సర్వే ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బిసి,ఎస్టీ లబ్దిదారులకు అదనంగా సాయం చేసినట్లు గుడివాడ డివిజన్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం రామోజీ నాయక్ బుధవారం తెలిపారు. ఎస్సీ, బిసి లబ్దిదారులకు యాభై వేల రూపాయలు, ఎస్టి లబ్దిదారులకు 75000 అదనంగానాలను గుడ్లవల్లేరు మండలంలో 598 మందికి బిల్లులు పెట్టగా, 579 మందికి వారి ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. ఖాతాలో జమ అయిన లబ్దిదారుల జాబితాలను గ్రామాల వారీగా, పంచాయతీ, సచివాలయం నోటీస్ బోర్డుల్లో ఉంచినట్లు తెలిపారు.

కందుకూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు: నవీనసమాజానికి బాటలు వేసిన గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం అని ఎంపీడీఓ జీవీస్వీ శేషగిరిరావు అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం కందుకూరి జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ స్త్రీస్వేచ్ఛ కొరకు కందుకూరి వీరేశలింగం అలుపెరగని పోరాటలు చేసారని, వితంతు పునర్ వివాహానికి నాంది పలికి గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని కొనియాడారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : తెలుగు భాష వికాస సమితి ఆధ్వర్యంలో స్థానిక కేటీఆర్ కళాశాల రోడ్డులోని సత్య సాయి సేవా సమితి మందిరంలో కందుకూరి వీరేశలింగం, చార్లీ చాప్లిన్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల రంగస్థలం అనుభవం కలిగిన లోయ రాధాకృష్ణకు కందుకూరి వీరేశలింగం నాటక కళా పురస్కారాన్ని అందజేశారు. తొలుత వీరేశలింగం చార్లీ చాప్లిన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగస్థలం సీనియర్ నటులు బండారు రాధాకృష్ణ, ప్రముఖ రచయిత్రి పుట్టి నాగలక్ష్మి, సమితి సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, ఎన్‌జీవోస్ జిల్లా నాయకులు షేక్ ఫరీద్ భాషా పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని తమిరిశ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 50 జతల స్పోర్ట్స్ దుస్తులను డాక్టర్. మాగంటి శ్రీనివాస్, డాక్టర్. వంశీధర్, డాక్టర్.శ్రీకృష్ణ బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవిడ్ రత్నరాజు, ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, మహేష్ స్కూల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏడుకొండలు ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : భారత రాజ్యాంగానికి లోబడి పనిచేయకుండా నేటి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారత రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శివనాగేంద్రం అన్నారు. బుధవారం ఉయ్యూరు శ్రామిక భవనంలో నిమ్మాద ఏడుకొండలు తతీయ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు- ప్రజలపై భారాలు అనే అంశంపై సదస్సు జరిగింది. రత్నం భాస్కరరావు, సీని యర్ నాయకులు అన్నే సుబ్బారావు, పార్టీ పట్టణ కమిటీ నాయకులు బి కీర్తి, సజ్జ బాలగంగాధర్, లక్ష్మణ రావు చిన్నమనాయుడు పాల్గొన్నారు..

మాట్లాడుతున్న ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల గంగాధర రావు

పెన్షన్ సమస్యలపై ఆందోళనలకు సిద్ధం కావాలి

విజయవాడ : ఎపిఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల గంగాధర రావు అన్నారు. సంఘ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక భ్రమరాంబ పురం సిపిఎం కార్యాలయంలో జరిగింది. సమస్యల మీద పెన్షనర్స్ ఐక్యంగా ఉండాలని హయ్యర్ పెన్షన్ కోసం ఆన్ లైన్ ద్వారా నమోదు చేయించుకోవడం పట్ల సరైన అవగాహన లేక నమోదు చేయించుకోలేని వారికి మరొక అవకాశం కల్పించాలని అన్నారు. నమోదు చేసుకున్న చాలామందిని రిజక్ట్ చేశారని ఇలాంటి సమస్యల పై. ఈ నెల 25 న అన్ని జిల్లాల్లోని ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని వివరించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా సామాజిక పెన్షన్లు ఇవ్వాలని,కనీస పెన్షన్ 9 వేలు రూపాయలు కరువు భత్యం ఇవ్వాలని పార్లమెంట్ సభ్యులకు, మంత్రులకు వినతి పత్రం ఇవ్వాలని , ప్రపంచ కార్మిక హక్కుల దినోత్సవ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో మే 1 న పతాకావిష్కరణలు చేయాలని సమావేశంలో చర్చించారు. ఆలిండియా ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ నిర్వహించే సమ్మెకు పూర్తి సంఘీభావం ప్రకటించారు. సమావేశానికి డి దశరధరామి రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె కోటేశ్వరరావు, నరసింహారెడ్డి, మురారి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమారి సందర్శించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం 1 క్వింటాకు 2320, సాధారణ రకం 2300 మద్దతు ధర నిర్ణయించిందని కాబట్టి రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోవాలని తెలిపారు. దళారులు, మిల్లర్ల వద్దకు వెళ్లి తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. గోనె సంచులు, హమాలి ఖర్చులు, ప్రమాణ ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని, రానున్న రెండు, మూడు రోజుల్లో వర్ష సూచన ఉన్నందున రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని, ఇప్పటికే కల్లాలలో ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడం లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని లేదా తడవకుండా భద్రపరచుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రైతులు వాట్సప్ ద్వారా 73373 59373 నెంబర్ ద్వారా ధాన్యం కొనుగోలు షెడ్యూల్ తెలుసుకొని నేరుగా ధాన్యం అమ్మకం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ భవాని, ఏవో వరలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి విజయకుమారి

అత్యధిక పతకాలు సాధించాలి

ఏపి క్రీడా జట్ల ఎంపికలో శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ నుంచి రాణించే క్రీడాకారులందరూ అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని విస్తృతం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రంలో మే 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ జరగనున్న 7వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ జట్లుల ఎంపికల ప్రక్రియను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు బాలుర, బాలికల జట్లుల ఎంపికలకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభ, ప్రదర్శనల మీదే వారి

భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు కల్పిస్తున్న పథకాలు, పాలసీలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాప్రోత్సాహకాలను అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర గౌరవాన్ని పెంచాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందని సూచించారు.

19న రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్, అన్ని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19న నగరంలో రన్ ఫర్ జీసస్ – యేసు కోసం పరుగు శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిఎస్ఐ కృష్ణా గోదావరి డయాసిస్ బిషప్ మోస్ట్ రెవరెంట్ టి.జార్జి కోర్నెలియస్ తెలిపారు. బుధవారం ఉదయం బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్ వద్ద గల ఆల్ సెయింట్ చర్చ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ విజయవాడతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలోని 600 చోట్ల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రైస్తవులలో ఐక్యతను చాటి చెప్పేందుకు, క్రీస్తు కోసం గత 15 సంవత్సరాలుగా విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బేతేలు మినిస్ట్రీస్ బైబిలు కాలేజీ ప్రెసిడెంట్ పాస్టర్ సల్లూరి జయకుమార్ బాబు మాట్లాడుతూ ఈ నెల 19న శనివారం ఉదయం 6 గంటలకు బెంజ్ సర్కిల్ సమీపంలోని సెయింట్ పాల్ కేథడ్రాల్ చర్చి వద్ద నుండి రన్ ప్రారంభమవుతుందని అన్నారు. అక్కడ నుండి ర్యాలీ ఇన్నమనేని పాలిక్లినిక్ మీదుగా

టి షర్ట్స్ ఆవిష్కరిస్తున్న పాస్టర్లు

మదర్ థెరిస్సా విగ్రహం మీదుగా గిరిపురం నుండి సిఎస్ఐ సెయింట్ పాల్స్ బసిలికా చర్చ ప్రాంగణం వద్ద వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బిషప్ జార్జ్ కోర్నెలియస్, ఫాదర్ ఎస్.జయకుమార్ బాబు, పాస్టర్ అట్లూరి విశ్వ ప్రసాద్, కన్వీనర్ రివరెంట్ పాస్టర్ ప్రవీణ్ శీలం, స్వర్ణ దీపిక ఎడిటర్ పాస్టర్ బెల్లం కొండ శివాజీరాజా, లు రన్ ఫర్ జీసస్ ర్యాలీ టి షార్ట్స్, టోపీలను ఆవిష్కరించారు.

ఎన్ఐఐటి, యూనివర్సిటీ ఆఫ్ ఫ్యూచర్‌లో అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గుజరాత్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ద ఫ్యూచర్, ఎన్ఐఐటిలలో అడ్మిషన్ల కోసం బుధవారం విజయవాడ క హోటల్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దరఖాస్తు చేసుకునే వారు తాము ఇష్టపడే విభాగంలో ప్రవేశం పొందవచ్చని, వంద శాతం వరకు మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లను పొందొచ్చని యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ గోపాలన్ ప్రకాష్ తెలిపారు. ఉన్నత విద్యలో నూతన ఆవిష్కరణలను తీసుకురావాలనే లక్ష్యంతో యూనివర్సిటీ ఆఫ్ ది ఫ్యూచర్, ఎన్ఐఐటి విశ్వవిద్యాలయం ప్రారంభించామని వివరించారు. ఇటీవల ఇంటర్ బోర్డు పరీక్షలకు హాజరైన 12వ తరగతి విద్యార్థులకు తాము అందించే కోర్సులు, ఫీజులు, స్కాలర్ షిప్ లపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా ఈ ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎఐ అండ్ డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటి, ఆటోమేషన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీలో బి.టెక్, బీబీఎ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లో డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లలో

భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రోగ్రామ్‌లను ఎన్ఐటి విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. మహిళా విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జెఇఇ స్కోర్‌తో దరఖాస్తు చేసుకుని ఎంపికైన తర్వాత, మీకు నచ్చిన కోర్సులో అడ్మిషన్ పొందాలని సూచించారు. అడ్మిషన్లు, ప్లేస్మెంట్ల గురించి పూర్తి సమాచారం కోసం https://nifuniversityలో లాగిన్ కావాలని కోరారు. అసోసియేట్ ప్రొఫెసర్ అండ్, డీన్ ఆఫ్ అకాడమీ డాక్టర్ గణపతి రావు, సౌత్ రీజనల్ డైరెక్టర్ లతిక నాయర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో సైన్స్ కార్యక్రమాలలో పాల్గొని ప్రైజులు సాధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చేతుల మీదగా ఘన సన్మానం చేశారు. చిల్లకల్లు సైన్స్ కాంప్లెక్స్ సెక్రటరీ జిల్లేపల్లి సు దానంద్ నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వివిధ సైన్స్ కార్యక్రమాలలో చిల్లకల్లు కాంప్లెక్స్ నుండి రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే రాజగోపాల్ అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలము లోని ఓబుళాపురం మరియు రంగాపురం లలో ధాన్యం కొనుగోలు కేంద్రం లను రెడ్డిగూడెం తహసిల్దార్ జె.సుశీల దేవి సందర్శించారు . ధాన్యం తేమ శాతం చూసి 17శాతం లోపు ఉన్నవాటిని లారీలకు లోడు చేసి మిల్లులు పంపవలసినదిగా టెక్నికల్ స్టాఫ్ కు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రములు వద్ద వడ్లు ఆరపోసిన రైతులతో ముఖాముఖి జరిపి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి సురేష్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, వీఆర్వోలు ఇమ్మానియేలు , రాజేష్ రైతులు పాల్గొన్నారు.

మామిడి చెట్లు తొలగించొద్దు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : తమకు సంబంధించిన మామిడి చెట్లను అధికారాన్ని అడ్డం పెట్టుకుని నరికేస్తున్నారని రంగాపురం గ్రామానికి చెందిన మద్దిరెడ్డి నాగేశ్వరరెడ్డి కుమారులు ఆరోపించారు. 1972లో సర్వే నెంబరు 368లో ఎకరం భూమి కొనుగోలు చేసి మామిడి మొక్కలు నాటామని, ఇప్పుడు అధికార పార్టీకి చెందిన వారు తమ మామిడి తోటలో చెట్లు నరికించేందుకు అధికార యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పనిచేయించి పథకాలు అమలు చేయాలని కోరుతూ 24న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు ఏరియా కమిటీ సమావేశం వి.కనకరావు అధ్యక్షతన బుధవారం రామవరప్పాడులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది కార్మికులు నిర్మాణ రంగంలో వివిధ రకాల వృత్తుల్లో పనులు చేస్తున్నారన్నారు. దాదాపు 40 సంవత్సరాల పాటు పోరాడి భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సాధించుకున్నారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఈ బోర్డు ద్వారా వస్తున్న పథకాలను నిలిపివేస్తూ 2019లో మెమో 1214ని విడుదల చేసింది. వందల కోట్ల రూపాయల సంక్షేమ బోర్డు నిధులను ఇతర పథకాలకు తరలించి బోర్డును నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేస్తామని, పథకాలను

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

యథాతథంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి పది నెలలు దాటినా హామీ నెరవేరలేదన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిఐటియు విజయవాడ రూరల్ మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు ఏరియా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్, నాయకులు వి అప్పారావు, అర్జున్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.